నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల : సిబ్బందిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల, సెప్టెంబర్ 11 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన 10 మసీదులకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 48 లక్షలు మంజూరు కాగా, బుధవారం చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మజీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో అన్ని మసీద్‌లకు దాదాపు రూ. కోటి 50 లక్షలపైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గౌస్, రియాజ్ ఖాన్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ముజీబ్ భాయ్, అహమ్మద్, నవీద్, కౌన్సిలర్లు పంబాల రాంకుమార్, గుర్రం రాము, నాయకులు రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ రావడం అభినందనీయం

మహిళా డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఆటానమస్ హోదా రావడం అభినందనీయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలలో అటానమస్ జారీ చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేని శాలువాతో కళాశాల అధ్యాపకులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ వారు కళాశాలకు బీ++ గ్రేడ్ ఇవ్వడం జరిగిందన్నారు. పీఎం ఉషా కార్యక్రమంలో భాగంగా రూ.4 కోట్ల నిధు లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలతో పాటు జగిత్యాలకు అటానమస్ రావడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ ఏ జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ నవీన్, ప్రిన్సిపాల్ రామ కృష్ణ పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

మెట్‌పల్లి రూరల్: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశించారు. బుధవారం మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే పాముకాటు విరుగుడుకు ఉపయోగించే యాంటీ స్నేక్ వినమ్ ఇంజక్షన్ అందుబాటులో ఉంచకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి ఉన్నారు.

గణపతి మండపాల వద్ద ప్రముఖుల పూజలు

పూజలు చేస్తున్న జగిత్యాల డీఎస్పీ, సీఐ పూజలు

జగిత్యాల, సెప్టెంబర్ 11 : జిల్లా కేంద్రంలోని జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన గణేశునికి పలువురు ప్రముఖులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్, డీఎస్పీ రఘు చందర్, టౌన్ సీఐ వేణుగోపాల్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, నాయకులు గాజుల రాజేందర్, అనిల్, జగన్, గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఏసీఎస్ రాజు, తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య, వొల్లెం మల్లేశం తదితరులు గణేశుని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేట, ఓబులాపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, పాతదాంరాజ్‌పల్లి గ్రామాల్లోని పలు వినాయక మండపాల్లో బుధవారం టీపీసీసీ డెలిగెట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్‌రావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, నాయకులు రుత్త నారాయణ, ఇప్పపల్లి గణేశ్, మహబూబ్ పాల్గొన్నారు.

అక్రమ కలప పట్టివేత..

రాయికల్, సెప్టెంబర్ 11 : రాయికల్ పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ కలపను ఫారెస్ట్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భూమేశ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య, బీట్ ఆఫీసర్ ఇలియాజ్, రత్నాకర్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేయాలి

కథలాపూర్, సెప్టెంబర్ 11 : మండలంలోని భూషణరావుపేట–ఆత్మకూర్ రోడ్డు అధ్వానంగా ఉందని, మరమ్మతులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. వర్షాలకు రోడ్డు కోతకు గురైందని, పంట పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. మరమ్మతులు చేయించాలని కోరారు.

గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్‌కే) కింద బుధవారం వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువులను కొలిచారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి వివరాలను నమోదు చేసుకున్నారు. ఆర్బీఎస్‌కే వైద్యాధికారిణి, ఫార్మాసిస్ట్ భార్గవి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

జగిత్యాల, సెప్టెంబర్ 11 : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన వ్యాసరచన పోటీల్లో భాగంగా బుధవారం శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు, కళాశాలలో ఇచ్చుట – క్షమించుట, డబ్బు వస్తుంది, పోతుంది కానీ నిజాయితీ వస్తుంది, విస్తరిస్తుందనే అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, నారాయణ సింగ్, పాల్గొన్నారు.

మారుతీనగర్: పట్టణంలోని చావిడి వద్ద గల నూతన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తెలంగాణ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చుట...క్షమించుట నిజ మైమానవత్వానికి ప్రధానమైన సుగుణము లు అనే అంశంపై 8,9,10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను చేపట్టారు. విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు నంబి రాజేందర్‌శర్మ, విజయ్, శ్రీధరస్వామి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE
★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల అర్బన్: చింతకుంట చెరువు వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మెట్‌పల్లి/కోరుట్ల /జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 11 : వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణంలో చింతకుంట చెరువును కలెక్టర్, ఎస్పీ అశోక్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, ఆర్డీవోతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ఈ నెల 16,17 రెండు రోజులు గణపతి నిమజ్జనానికి చింతకుంట చెరువు వద్ద భారీ క్రేన్లు, పడవలను, గజ ఈతగాళ్లను, వలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీవో మధుసుదన్, డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చేర్‌పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని పూల్‌వాగు సమీపంలో గణేశ్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ నెల 17న పట్టణంలో నిర్వహించే గణేశ్ నిమజ్జన వేడుకల్లో భాగంగా వాగు సమీపంలో భద్రతా చర్యలపై అధికారులతో వారు సమీక్షించారు. ఇక్కడ మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ సురేశ్ బాబు, కమిషనర్ బట్టు తిరుపతి, తహశీల్దార్ కిషన్, ఎస్ఐ శ్రీకాంత్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు, తదితరులున్నారు. మెట్‌పల్లి పట్టణంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పట్టణంలోని పట్టివాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ మోహన్ ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీలు ప్రారంభం

కొడిమ్యాల, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్ 14,17 బాలికల ఎంపిక పోటీలను బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రాడాకారులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు ప్రారంభించారు. ఎంఈవో శ్రీనివాస్, ఎస్ఐ సందీప్, ఎంపీడీవో స్వరూప, పీఈటీలు తదితరులున్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి

పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి

సారంగాపూర్, సెప్టెంబర్11: పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సూచించారు. మండలంలోని సారంగాపూర్, పెంబట్ల, భీంరెడ్డి గూడెంలలో పర్యటించి పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఇంటి ఆవరణల్లో నీటి నిల్వలేకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సారంగాపూర్ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ గంగాధర్, ఎంపీవో శశికుమార్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గుర్రాల రాజేందర్ రెడ్డి, ఏలూరి గంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా సంక్షేమాధికారి నరేశం

మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి నరేశం

మారుతీనగర్, సెప్టెంబర్ 11 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా సంక్షేమాధికారి నరేశం పేర్కొన్నారు. బుధవారం మెట్‌పల్లి పట్టణ శివారులోని విధిత్‌రెడ్డి గార్డెన్‌లో మెట్‌పల్లి ప్రాజెక్ట్ పరిధిలోని కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని అంగన్‌వాడీ టీచర్లు పోషన్‌మాసంలో భాగంగా పోషకాహార ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 23వ కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, సీడీపీవో మణెమ్మ, ఎంపీడీవో రామకృష్ణ, పోషన్ అభియాన్ మధుకుమార్, ఐసీడీసీ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రీ స్కూల్ పిల్లలకు చిత్రాలను చూపించడం కథలు చెప్పించడం బొమ్మలను వేయించడం, తల్లులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు జమున, రమాదేవి, ఆయాలు పల్లవి, లక్ష్మి పాల్గొన్నారు.

మండల స్థాయి పాఠశాలల ఎంపిక పోటీలు ప్రారంభం

రాయికల్, సెప్టెంబర్ 11 : రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలను మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, ఎంఈవో గంగాధర్ ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో బాలికల అండర్–14, అండర్ –17 బాలికలకు కబడ్డీ, ప్రో వాలీబాల్ నందు సెలెక్షన్స్ నిర్వహించారు. ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాస్, రాఘవులు,మండల క్రీడల కార్యదర్శి క్రిష్టపసాద్, నాయకులు పొన్నం రమేశ్, రాపర్తి నర్సయ్య, వేల్పుల స్వామి, మహేశ్వర శర్మ, పీడీలు గంగాధర్, రాజ్, సుజాతలు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

రాయికల్, సెప్టెంబర్ 11 : పట్టణంలోని మైతాపూర్ రోడ్డులో గల వాగు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి బుధవారం పరిశీలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ఐ టీ అశోక్ పాల్గొన్నారు.

మండపాల్లో లడ్డూల చోరీ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్11: జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్‌లో ఏర్పాటు చేసిన నాలుగు గణపతి మండపాల్లో వినాయకుల వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను మంగళవారం రాత్రి దొంగలు చోరీ చేశారు. బుధవారం ఉదయం ఆయా గణపతి మండపాల్లో వినాయకుల వద్ద పెట్టిన లడ్డూలు కనిపించక పోవడంతో దొంగలు ఎత్తుకెళ్లారని నిర్వాహకులు నిర్ధారించారు.

విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలి

కొడిమ్యాల, సెప్టెంబర్ 11 : విద్యార్థులు చదువులలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెడు వైపు అలోచించరాదని కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ తిరుపతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ అత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు తదితరులున్నారు.

సిద్ధి, బుద్ధి సహిత గణపతి కల్యాణం

కోరుట్ల, సెప్టెంబర్ 11 : పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో సిద్ధి, బుద్ధి సహిత గణపతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు పాలెపు రాముశర్మ, వినయ్ శర్మ వైదిక నిర్వహణలో స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు..

కోరుట్ల, సెప్టెంబర్ 11 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు రాముశర్మ ఎమ్మెల్యేకు, నాయకులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్లూరులో మండలంలోని కల్లూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేశ్, మారు సాయిరెడ్డి, అంజయ్య, సంకే రాజేశ్, సంఘం సభ్యులు మహేందర్, శేఖర్, అజయ్, మనోజ్ కృష్ణ, తదితరులున్నారు.

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు

పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని బుధవారం మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులోని రెండు పౌల్ట్రీ ఫాంలో అక్రమంగా నిల్వ ఉంచిన 108 క్వింటాళ్ల రేషన్ బియాన్ని పక్కా సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్‌తో కలిసి దాడులు నిర్వహించి, పట్టుకున్నట్లు తెలిపారు. ఫౌల్ట్రీ ఫాం యజమానులతో పాటు ముగ్గురు టాటామ్యాజిక్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

రేషన్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లి: అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని వేంపేట నుంచి రేషన్ బియ్యం మెట్‌పల్లి మీదుగా ఆర్మూర్‌కు టాటా మ్యాజిక్‌లో తరలిస్తుండగా, కొత్త బస్టాండ్ వద్ద ఎస్ఐ చిరంజీవితో కలిసి పట్టుకున్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈవో

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో

జగిత్యాల రూరల్, సెప్టెంబర్11 : క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవవో గాయత్రి అన్నారు. జగిత్యాల రూరల్ మండల పాఠశాలల క్రీడ సెలెక్షన్స్ లక్ష్మీపూర్ పాఠశాలలో బుధవారం ఎంఈవో గాయత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో గాయత్రి మాట్లాడుతూ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకుని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రాణించాలన్నారు. పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 11: పాఠశాల క్రీడా సమాక్య(ఎస్జీఎఫ్) మండల స్థాయి క్రీడా పోటీలను ఈనెల 12 నుంచి 14 వరకు వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ భీమయ్య తెలిపారు. 12న 14 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 13న 17 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 14న 17 సంవత్సరాల బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గోశాలకు పశుగ్రాసం అందజేత

మారుతీనగర్, సెప్టెంబర్ 11 : పట్టణంలోని శ్రీ ఐశ్వర్యలక్ష్మి గోశాలకు బుధవారం పలువురు పశుగ్రాసాన్ని అందజేశారు. భవ్యశ్రీ, లక్ష్మి విరాట్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులతో కలిసి రూ.5వేల విలువైన పశుగ్రాసాన్ని అందజేశారు. గోశాల అభివృద్ధికి పాటుపడాలని గోశాల వ్యవస్థాపకులు మధన్‌శర్మ కోరారు.

ఎంపీడీవోకు సన్మానం..

సారంగాపూర్, సెప్టెంబర్11: సారంగాపూర్ ఎంపీడీవోగా సీహెచ్ గంగాధర్ బదిలీపై రాగా, బుధవారం ఎంపీడీవో గంగాధర్‌ను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికుమార్ రెడ్డి, ఏపీవో శ్రీలత, కోటిరెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోకి అంగన్‌వాడీ కేంద్రం

కొడిమ్యాల, సెప్టెంబర్ 11 : మండలంలోని పూడూర్ గ్రామంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ హైస్కూల్‌కు మార్చారు. కొంత కాలంగా శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనంలో సెంటర్ నిర్వాహకులు, గర్భిణులు, బాలింతలు పడుతున్న ఇబ్బందులను చూసి మండ విద్యాధికారి, సహకారంతో హైస్కూల్‌కు మార్చారు. బుధవారం నూతన సెంటర్‌ను ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుధారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ

పొంచి ఉన్న ప్రమాదం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 11: మండలంలోని వెల్లుల్ల శివారు మర్రి నుంచి జగ్గసాగర్ గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు పక్కన ప్రమాదం పొంచి ఉంది. జగ్గసాగర్ వెళ్లే దారిలో రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కోతకు గురైంది. దీంతో రోడ్డు దగ్గరికి విస్తరించి ప్రమాదకరంగా మారింది. రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు ఈ బావి కనబడకుండా ఉంది. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మండల వ్యవసాయ అధికారి బదిలీ రద్దు

కథలాపూర్, సెప్టెంబర్ 11: మండల వ్యవసాయ అధికారి యోగితా బదిలీ రద్దు కావడంతో మళ్లీ కథలాపూర్‌లోనే బాధ్యతలు తీసుకున్నారు. 15 రోజుల క్రితం శాఖా పరంగా జరిగిన బదిలీల్లో కథలాపూర్ ఏవో యోగితా జగిత్యాలలో మట్టి నమూనాల సేకరణ విభాగం ఏవోగా బదిలీ అయ్యారు. కాగా, అప్పటి నుంచి ఆమె సెలవుల్లో ఉన్నారు. తన బదిలీ రద్దయిందని, కథలాపూర్ ఏవోగా బాధ్యతలు తీసుకున్నట్లు యోగితా బుధవారం తెలిపారు.

కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి వాణి

పంటను పరిశీలిస్తున్న వాణి

సారంగాపూర్, సెప్టెంబర్ 11: కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి వాణి ఆదేశించారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి, వివరాలు తెలుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. షాపులను నిర్వహించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రసీదు ఇవ్వాలని సూచించారు. అలాగే సారంగాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో పంటలను పరిశీలించారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్, విస్తరణ అధికారి వెంకటేశ్, మాజీ సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన

జగిత్యాల, సెప్టెంబర్ 11 : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వారి ఆధ్వర్యంలో అగ్రి ఇన్నోవేషన్ హబ్ రూరల్ స్టోర్‌లో పుట్టగొడుగుల పెంపకంపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో లాభాలు గడించడం ముఖ్యమన్నారు. డా ఎల్లాగౌడ్ మాట్లాడుతూ పుట్టగొడుగు రకాలు, అనువైన కాలం, పుట్టగొడుగుల పెంపకంపై వివరించారు. పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు స్కీంలపై శాస్త్రవేత్తలు రజని దేవి, రంజిత్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మంచిర్యాల, సిరిసిల్ల నుంచి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నివేదిత వృద్ధ ఆశ్రమానికి నిత్యావసరాలు

కోరుట్ల, సెప్టెంబర్ 11 : మండలంలోని యూసూఫ్‌నగర్ గ్రామానికి చెందిన సింహసేన యూత్ మిత్ర బృందం సభ్యుడు గణేశ్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండలంల